ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
రంగారెడ్డి
5 జిల్లా వార్తలు
శనివారం 27 జనవరి 2024

అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ తరగతులు ప్రారంభం

ఇబ్రహీంపట్నం, జనవరి 26: బీఆర్.అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం ఇబ్రహీంపట్నంలోని అధ్యయన కేంద్రంలో మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ కౌన్సిలింగ్ తరగతులు ఈ నెల 28 నుంచి ప్రారంభమవుతున్నాయని స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ డా.నాగోజి శుక్రవారం తెలిపారు. రోజూ ఉదయం 9నుంచి సాయత్రంం 5గంటల వరకు కౌన్సిలింగ్ తరగతులు నిర్వహిస్తామని ఆయన చెప్పారు. అంతేగాక 2023-24 విద్యా సంవత్సరానికి ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల్లో అడ్మిషన్లను ఈ నెల 31వ తేదీ వరకు పొడిగించినట్లు ఆయన పేర్కొన్నారు. ఇతర వివరాలకు విద్యార్థులు ఫోన్ నంబర్ 7382929772లో సంప్రదించాలని ఆయన కోరారు.

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేకి...

కొత్తూర్, జనవరి 26: ప్రస్తుత బీజేపీ పాలనలోని కేంద్ర ప్రభుత్వం ధనికులకు కొమ్ముకాస్తూ.. కార్మిక సంక్షేమాన్ని విస్మరిస్తోందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజు అన్నారు. తిమ్మాపూర్ వద్ద గల ఐవోసీఎల్ పరిశ్రమ వద్ద సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు సాయిబాబ అధ్యక్షతన నిర్వహించిన కార్మికుల జనరల్ బాడీ మీటింగ్‌కు రాజు హాజరై మాట్లాడారు. కార్మికులకు కేంద్రం ప్రభుత్వం సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. కేంద్ర అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించే లక్ష్యంతో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న నిర్వహించే భారత్ బంద్ కార్యక్రమంలో కార్మికులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఐవోసీఎల్ లారీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షునిగా సాయిబాబను ఎన్నుకున్నారు. ప్రధానకార్యదర్శి లింగం, ట్రెజరర్ భాస్కర్, గౌరవాధ్యక్షుడు రాజు, సభ్యులుగా శ్రీను, దశరథ్, శేఖర్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకుడు మల్లేష్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజు

జిల్లాలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ కాంప్లెక్స్ వద్ద నిర్వహించిన ప్రధాన కార్యక్రమంలో కలెక్టర్ కె.శశాంక జాతీయ పతాకావిష్కరణ చేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న పథకాలను వివరించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతీ అర్హుడికి అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. పేదలకు మెరుగైన వైద్య సేవలందిస్తామని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. జిల్లా అభివృద్ధికి యంత్రాంగం అకుంఠిత దీక్షతో పనిచేస్తోందన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బందికి కలెక్టర్ ప్రశంసా పత్రాలను అందజేశారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి.



- పేదలకు మెరుగైన వైద్య సేవలందిస్తాం
- ఆరు గ్యారంటీలకు అడుగులు..
- 'మహాలక్ష్మి'తో ఇప్పటి వరకు కోటి మంది మహిళలు బస్సుల్లో ఉచిత ప్రయాణం
- కౌలు రైతులకు, జాబ్ కార్డున్న వారికి రైతు భరోసా
- రుణమాఫీకి బ్యాంకర్లతో ప్రభుత్వం సంప్రదింపులు
- జిల్లా అభివృద్ధికి యంత్రాంగం మరింత పాటుపడాలి
- గణతంత్ర దినోత్సవంలో కలెక్టర్ కె.శశాంక

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. ఇబ్రహీంపట్నం జెడ్పీ బాలికల పాఠశాల విద్యార్థినులు బతుకమ్మ, బోనాల ప్రదర్శన చేశారు. శంకర్‌పల్లిలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు, బడంగ్‌పేట్‌లోని శ్రీగాయత్రీ స్కూల్ విద్యార్థులు దేశభక్తి పాటలపై నృత్యం చేశారు. ఆమనగల్లులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు బంజారా నృత్యం చేశారు. మొయినాబాద్‌లోని చిల్డ్రన్ హోమ్ చిన్నారుల ప్రదర్శన ఆకట్టుకుంది.



పతాకావిష్కరణ అనంతరం వందనం చేస్తున్న కలెక్టర్ శశాంక, అధికారులు

సంక్షేమమే లక్ష్యం!

సామాజిక న్యాయం, అభివృద్ధికి బాటలు

రంగారెడ్డి అర్బన్, జనవరి 26: నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేసుకొని ప్రభుత్వాలు సామాజిక న్యాయం, అభివృద్ధికి బాటలు వేస్తున్నాయని, ప్రణాళికలతో ప్రగతి మార్గాన పయనిస్తున్నామని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. 75వ గణతంత్ర వేడుకల్లో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ కాంప్లెక్స్ ఆవరణంలో కలెక్టర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి ఆయన ప్రసంగించారు. ఎందరో త్యాగధనులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించి చేసిన పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత దేశం ప్రగతి పథంలో నడిపించేలా గత 75ఏళ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను రూపకల్పన చేసి అమలు చేస్తున్నాయని తెలిపారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్ర ప్రపంచంతో పోటీ పడేలా, సంక్షేమంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజల ఉద్యమ ఆకాంక్షల సాధన, సంక్షేమం, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా పని చేస్తోందన్నారు.

ఆరు గ్యారంటీల అమలు దిశగా...

తెలంగాణ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీ పథకాల అమలు దిశగా అడుగులు వేస్తోందని, ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేశామని తెలిపారు. ప్రజాసమస్యల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ రాష్ట్రస్థాయిలో హైదరాబాద్‌లోని మహాత్మ జ్యోతిరావు పూలే ప్రజాభవన్లో ప్రతీ మంగళ, శుక్రవారాలు ప్రజావాణి పేరుతో ప్రజా సమస్యలపై మంత్రులు అందుబాటులో సమస్యల పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

కోటి మంది మహిళలు ఉచిత ప్రయాణం

నూతన ప్రభుత్వం కొలువుదీరిన రెండో రోజునే మహిళల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అమలు చేస్తున్నామన్నారు. సమాజంలో అణచివేతకు, చీదరింపులకు గురవుతున్న ట్రాన్స్ జెండర్లకు కూడా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. పథకం ప్రారంభం నుంచి ఇప్పటి వరకు జిల్లాలో కోటి మంది వరకు మహిళలు ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు.



దుర్గామాత వేషధారణ...

ప్రభుత్వ వైద్య సేవలకు ప్రాధాన్యం

పేదలకు మెరుగైన వైద్య సేవలు, సదుపాయాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని కలెక్టర్ అన్నారు. డబ్బు లేదన్న కారణంతో వైద్యం అందక పేదలు ప్రాణాలు కోల్పోవద్దని, ప్రజారోగ్య భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రస్తుత అవసరాలకు పెరిగిన వైద్య ఖర్చులకు తగ్గట్టుగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంలో అందిస్తున్న సేవలను మరింత విస్తృతపరిచి రూ.5లక్షల నుంచి రూ.10లక్షల వరకు ఉచిత వైద్యాన్ని అందిస్తున్నట్లు చెప్పారు.

'అభయహస్తం'కు 20.99లక్షల దరఖాస్తులు

జిల్లాలో 'అభయంహస్తం'లో భాగంగా 20,99,208 దరఖాస్తులందాయని చెప్పారు. డిసెంబరు 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించామన్నారు. ప్రతీ దరఖాస్తును ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌తో కంప్యూటరీకరించామన్నారు. మహాలక్ష్మి పథకానికి 4,56,839 దరఖాస్తులు, రైతుభరోసాకు 3,17,788, గృహజ్యోతికి 3,99,866, చేయూతకు 1,01,016, రూ.500కే గ్యాస్ స్కీమ్‌కు 4,32,676, ఇందిరమ్మ ఇళ్లు పథకానికి 3,91,23 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.

కౌలు రైతులకు, భూమి లేని వారికి రైతు భరోసా

వ్యవసాయానికి నాణ్యమైన ఉచిత విద్యుత్, రైతుభరోసా ద్వారా ప్రతీ ఎకరానికి ఏటా పదివేల చొప్పున పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. పట్టాదారులకు మాత్రమే అందిస్తున్న ఈ సాయాన్ని నూతన ప్రభుత్వం కౌలు రైతులకు, అలాగే సెంటు భూమి లేకున్నా ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న వారికి కూడా రైతుభరోసా ఇస్తామన్నారు. అలాగే ఈ మొత్తాన్ని ఎకరానికి ఏటా రూ.15వేలకు పెంచేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. ఈ యాసంగిలో ఇప్పటి వరకు 2,20,330 మంది రైతుల ఖాతాల్లో 105.35కోట్ల రైతుబంధును జమ చేశామన్నారు. రైతులకు రూ.2లక్షల వరకు పంట రుణ మాఫీకి బ్యాంకర్లతో ప్రభుత్వం సంప్రదింపులు జరపుతోందన్నారు. ఒక పద్ధతి ప్రకారం ఆ ప్రక్రియ పూర్తి చేస్తుందన్నారు. ప్రజా ప్రభుత్వం యువతకు ఉపాధి, ఉద్యోగాల కల్పన, నైపుణ్యాల అభివృద్ధిపై దృష్టిపెట్టిందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను పటిష్టంగా అమలుచేసేలా ఉద్యోగులు, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తూ జిల్లా అభివృద్ధికి పాటుపడాలని కలెక్టర్ శశాంక కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రతిమాసింగ్, భూపాల్‌రెడ్డి, డీఆర్వో సంగీత, మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి, బడంగ్‌పేట్ మున్సిపల్ మేయర్ పారిజాత, ఆర్డీవోలు, అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



శంషాబాద్ ఎయిర్‌పోర్టు వద్ద విన్యాసాలు ప్రదర్శిస్తున్న సీఐఎస్ఎఫ్ సిబ్బంది



బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు

183 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

జిల్లాలో వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన 183మంది ఉద్యోగులకు కలెక్టర్ కె.శశాంక ప్రశంసాపత్రాలు అందజేశారు. వారిలో జిల్లాస్థాయి అధికారులు పది మంది, రెవెన్యూ శాఖ ఉద్యోగులు 37మంది ఉన్నారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు చెందిన 35 మంది పోలీసు అధికారులు, 12మంది సహకార శాఖ ఉద్యోగులు, అగ్నిమాపక శాఖకు చెందిన ఏడుగురు, అడిషనల్ కలెక్టరర్ పేషీలోని ఏడుగురు, జెడ్పీ, డీఆర్‌డీఏలో 8మంది ఉద్యోగుల చొప్పున ఉన్నారు. ఆరుగురు వ్యవసాయ శాఖ ఉద్యోగులు ప్రశంసాపత్రాలను అందుకున్నారు. మహిళా, శిశు సంక్షేమశాఖ, స్థానిక సంస్థలు, విద్యాశాఖ, ఆటవీ, వెటర్నరీ శాఖల్లోని నలుగురు చొప్పున ఉద్యోగులు ప్రశంసాపత్రాలను అందుకున్నారు. వైద్య విధాన పరిషత్, స్టేట్ సివిల్ సప్లయీస్ కార్పొరేషన్, పరిశ్రమల శాఖ, సీపీవో, సాంఘిక సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం, రోడ్స్ అండ్ బిల్డింగ్ శాఖ, ఉద్యానవన శాఖలో ఇద్దరు చొప్పున ఉద్యోగులకు కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రాలను అందుకున్నారు. అలాగే మెప్మా, మిషన్ భగీరథ, సివిల్ సప్లయీస్, సర్వే అండ్ రికార్డ్స్, బీసీ వెల్ఫేర్, భూగర్భ జల వనరులశాఖ, మత్స్య శాఖ, ఎస్సీ కార్పొరేషన్, మైనారిటీ వెల్ఫేర్, పౌర సంబంధాల శాఖ, ట్రెజరీ, ఆరోగ్య శ్రీ, శంషాబాద్, సరూర్‌నగర్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ పరిధుల్లో ఒక్కొక్కరు చొప్పున ఉద్యోగులు ప్రశంసాపత్రాలను అందుకున్నారు.



ఉత్సవాల్లో భాగంగా ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ముస్లిం మత పెద్దలు

గుర్రంపీర్ ఉర్సు ప్రారంభం

చౌదరిగూడ, జనవరి 26: గుర్రంపీర్ ఉర్సు ఉత్సవాలు శుక్రవారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గంధంతో వచ్చి ఉత్సవాలను ప్రారంభించారు. గుర్రంపీర్‌కు చాదర్ కప్పి ప్రార్థనలు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల నుంచి జరుపుకుంటున్న గుర్రంపీర్ ఉర్సు ఉత్సవాలకు చరిత్ర ఉందన్నారు. రోగాల బారినపడ్డ చిన్నారులు గుర్రపీర్‌ను దర్శించుకుంటే రోగాలు నయమవుతాయనే నమ్మకం ఉందన్నారు. వారం పాటు జరిగే ఈ ఉత్సవాలకు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎంపీపీ యాదమ్మ, తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎస్సై సక్రుం, నాయకులు రాజు, దస్తగిరి, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, జంగయ్య పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ విద్యుదుత్పత్తిపై ప్రత్యేక దృష్టి

- విద్యుత్ రంగాన్ని రూ.81వేల కోట్లకు పైగా అప్పుల్లోకి నెట్టిన గత ప్రభుత్వం
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క
- చందనవెల్లిలో జున్నా సోలార్ పవర్ ప్యానెల్ ఉత్పత్తి ప్లాంట్ ప్రారంభం

చేవెళ్ల, జనవరి 26: తెలంగాణ ప్రజల భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ విధానాలతో విద్యుత్ ఉత్పత్తికి కాగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం షాబాద్ మండలం చందనవెల్లిలో ఏర్పాటు చేసిన జున్నా సోలార్ పవర్ ప్యానెల్ ప్లాంట్‌ను విక్రమార్క ప్రారంభించారు. సోలార్ పవర్ ఉత్పత్తి విధానంపై ప్లాంట్ ఇంజినీర్లను అడిగి తెలుసుకున్నారు. ప్లాంట్‌లో కలియదిరిగి గ్లాస్ లోడింగ్, బస్సింగ్, లే ఆఫ్, ల్యామినేటింగ్, ఫ్రేమింగ్, క్యూరింగ్ లైన్, క్లీనింగ్ సెక్షన్, సన్‌సమ్ లెటర్, ఐ పోర్టు ప్యానెల్, ఈఎల్ ప్రాసెస్ యూనిట్లను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. మనుషులకు విద్యుత్‌తో విడదీయలేని బంధం ఏర్పడిందన్నారు. 2030 నాటికి ఉండే డిమాండ్‌కు అనుగుణంగా ప్రత్యామ్నాయ విధానాలతో విద్యుదుత్పత్తి చేస్తామన్నారు. సౌరశక్తి, పవనశక్తి, హైడల్ పవర్, చెత్త నుంచి విద్యుత్ తదితర విధానాలతో ఉత్పత్తి పెంచుతామన్నారు. విద్యుత్ రంగంపై గత ప్రభుత్వం 81వేల కోట్ల రూపాయలపైబడి అప్పులు మోపిందన్నారు. ఈ అప్పులను తీర్చి థర్మల్ విద్యుత్‌కు ప్రత్యామ్నాయంగా ఇతర విధానాలతో ఉత్పత్తిని పెంచుతామన్నారు. విద్యుత్ రంగంలో నాటి ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ వేసిన పునాదులే దేశ అవసరాలు తీర్చుతున్నాయన్నారు. కార్యక్రమంలో పరిశ్రమ నిర్వాహకులు జున్నా శేఖర్‌రెడ్డి, జున్నా బస్వారెడ్డి, ఈదుల నరేందర్‌రెడ్డి, భీమవరపు అనిల్‌కుమార్‌రెడ్డి, దుర్గాప్రసాద్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నాగారి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్‌చార్జి భీం భరత్, కాంగ్రెస్ ఇతర నాయకులు పాల్గొన్నారు.



సోలార్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి

చందనవెల్లి భూ నిర్వాసితులకు న్యాయం చేస్తాం

షాబాద్ మండలం చందనవెల్లిలో భూ సేకరణలో నిర్వాసితులకు పరిహారం ఇప్పించే విషయంలో సమగ్ర విచారణ చేయిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. సోలార్ ప్లాంట్ ప్రారంబోత్సవానికి వచ్చిన ఆయన మార్గమధ్య లో హైతాబాద్ చౌరస్తా వద్ద చందనవెల్లి నిర్వాసితులతో మాట్లాడారు. చందనవెల్లి నిర్వాసితులకు ప్రభుత్వం న్యాయం చేస్తుందన్నారు. సర్వే నంబర్ 190లోని భూసేకరణలో జరిగిన అవకతవకలపై విచారణ చేయిస్తామన్నారు. భూమి లేని వారిపేర్లను నమోదు చేసి వారికి పరిహారం ఇచ్చి నిజమైన రైతులకు పరిహారం ఇవ్వలేదని గతంలో తాను పాదయాత్ర భాగంగా హైతాబాద్‌కు వచ్చినపుడు నిర్వాసితులు తెలిపిన విషయాన్ని ఈ సందర్భంగా భట్టి గుర్తు చేశారు. రైతుల పరిహారాన్ని కాజేసిన దళారులపై చర్యలు తీసుకుంటామన్నారు. పరిశ్రమల్లో మొదట నిర్వాసితులకే ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలతో చర్చించనిదే పాలించం అని స్పష్టం చేశారు. ప్రజాభాగస్వామ్యం లేని ప్రభుత్వానిది పాలనే కాదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు వారివారి పర్యటనల్లో ప్రజలను తప్పకుండా కలుస్తారని చెప్పారు. గత ప్రభుత్వాల మాదిరిగా ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా నిర్బంధాలుండవన్నారు. భూ పోరాటమే తన జీవితం అని గద్దర్.. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో తన వెంట చందన్‌వెల్లి వచ్చారని విక్రమార్క గుర్తుచేశారు. నిర్వాసితులకు న్యాయం చేయడమే గద్దర్‌కిచ్చే నిజమైన నివాళి అని అన్నారు. అంతకు ముందు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి భీం భరత్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎంకు గజమాల వేసి స్వాగతం పలికారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శులు మధుసూదన్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, శతాబ్ది రియల్ వెంచర్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్‌రెడ్డి, పీఆర్ చాంబర్స్ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, వివిధ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రశేఖర్, వీరేందర్‌రెడ్డి, మాణెయ్య, చేవెళ్ల స్వామి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయం

● ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆమనగల్లు , జనవరి 26 : గ్రామాల సర్వతోముఖాభివృద్ధి , పేదరిక నిర్మూలనే ఇందిరమ్మ పాలన ధ్యేయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. చింతలపల్లి గ్రామంలో రూ.20 లక్షల ఈజీఎస్ నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎంపీపీ అనితవిజయ్, వైస్ ఎంపీపీ జక్కుఅనంతరెడ్డి, సర్పంచ్ మంజులయాదయ్యతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. రూ.5లక్షల ఎంపీ నిధులతో చేపట్టబోయే అంబేద్కర్ కళాభవనం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భవనాలు లేని అన్ని పంచాయతీలకు త్వరలో నూతన భవనాలు నిర్మిస్తామని చెప్పారు. ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునీకరించి రోగులకు మెరుగైన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. చింతలపల్లిలో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. మండలంలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీడీవో పారుఖ్‌హుస్సేన్, డీఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ కృష్ణయ్య, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, మాజీ ఎంపీటీసీ జంగయ్య, నాయకులు కాలె మల్లయ్య, కృష్ణనాయక్, కృష్ణయ్యగౌడ్, ప్రతాప్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రాంరెడ్డి, విజయ్‌రాథోడ్, తాళ్ల రవీందర్, మెకానిక్ బాబా, సుధాకర్, కుమార్, పాల్గొన్నారు.

తలకొండపల్లి: ఖానాపూర్‌లో నూతనంగా రూ.30 లక్షల గ్రామ పంచాయతీ నిధులతో నిర్మించిన భవనాన్ని స్థానిక సర్పంచ్ బొజ్జ వెంకట్రామ్ రెడ్డి, ఎంపీటీసీ సరిత గణేశ్ , వైస్‌ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. గ్రామాభివృద్ధి కోసం సర్పంచ్ చేసిన కృషిని ఎమ్మెల్యే అభినందించారు. పంచాయతీ కార్యదర్శి అలివేలు, నాయకులు యాదయ్య గౌడ్, దశరథ రాంరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రామన్‌గౌడ్, రఘుమారెడ్డి,బాలస్వామి, అనంత రాములు, దామోదర్ రెడ్డి, యుగంధర్‌రెడ్డి, బిక్షమయ్య గౌడ్, శివాజీ, కరుణాకర్, డోకూరు ప్రభాకర్ రెడ్డి, మోహన్‌రెడ్డి, అంజిరెడ్డి, శ్రీనివాస మూర్తి, అంతిరెడ్డి, శ్రీశైలం, నరేందర్, అంబాజీ, రమేశ్, పాల్గొన్నారు.



చింతలపల్లిలో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

రోడ్డు ప్రమాదంలో
ఉపాధ్యాయుడు దుర్మరణం

● ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైక్.. అక్కడికక్కడే మృతి
● గణతంత్ర వేడుకలకు వెళ్తుండగా ఘటన

కొందుర్గు/కులకచర్ల, జనవరి 26 : ఆగి ఉన్న లారీని బైక్ ఢీకొనడంతో ఉపాధ్యాయుడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనరంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల పరిధిలోని శ్రీరంగాపూర్ శివారులో శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో జరిగింది.ఎస్సై కృష్ణయ్య కథనం మేరకు.. వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామానికి చెందిన జన్పల లక్ష్మారెడ్డి (40) రంగారెడ్డి జిల్లా జిల్లెలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. కాగా, గణతంత్ర వేడుకల నేపథ్యంలో శుక్రవారం ఉదయం 4.30గంటల సమయంలో లక్ష్మారెడ్డి బండవెల్కిచర్ల నుంచి జిల్లెలగూడకు బైక్ పాఠశాలకు బయలుదేరాడు. మార్గమధ్యలో కొందుర్గు మండల పరిధిలోని శ్రీరంగాపూర్ శివారులో షాద్‌నగర్-పరిగి రోడ్డుపై ఆగి ఉన్న లారీని ఢీ కొట్టాడు. దీంతో అక్కడికక్కడే లక్ష్మారెడి మృతి చెందాడు. మృతుడి భార్య శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. దీంతో స్వగ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.



లక్ష్మారెడ్డి(ఫైల్)

ఆరేళ్ల నిరీక్షణకు మోక్షం

● పాత జాతీయ రహదారి విస్తరణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, జనవరి 26 : షాద్‌నగర్ నుంచి సోలిపూర్ వై జంక్షన్ మధ్య నిలిచిపోయిన పాత జాతీయ రహదారి విస్తరణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో కొత్తూరు నుంచి సోలిపూర్ వై జంక్షన్ వరకు రోడ్డు విస్తరణ కోసం 2018లో గత ప్రభుత్వం ప్రతిపాదనలు పంపిందని, ఈ పనులను ప్రారంభించి కొత్తూరు నుంచి సోలిపూర్ వరకు మాత్రమే చేపట్టారని అన్నారు. అధికారులతో సమావేశం నిర్వహించగా పూర్తయిన పనులకు బిల్లులు చెల్లించకపోవడంతోనే కాంట్రాక్టర్ పనులను నిలిపివేయడంతో మిగతా పనులు ఆటంకం కలిగిందని చెప్పారు. సంబంధిత అధికారులతో చర్చించి పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని హామీ ఇచ్చామని చెప్పారు. అలాగే షాద్‌నగర్ చౌరస్తా నుంచి సోలిపూర్ వరకు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని, ఆ బిల్లులను కూడా చెల్లిస్తామని చెప్పడంతో పనులు ప్రారంభించారని తెలిపారు. బిల్లులు చెల్లించక నిలిచిపోయిన ఇతర పనులను కూడా పూర్తి చేస్తామని చెప్పారు.



రోడ్డు విస్తరణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి

బీజేపీలోకి బొత్స శ్రీకాంత్

● పార్టీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి ఆధ్వర్యంలో చేరిక

వికారాబాద్, జనవరి 26 : బీఆర్‌ఎస్ పార్టీ నాయకుడు బొత్స శ్రీకాంత్ సొంత గూటికి చేరుకున్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు బీజేపీ నుంచి బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అప్పటి జిల్లా అధ్యక్షుడితో విభేదాలతో పాటు, సరైన నాయకుడికి టికెట్ ఇవ్వలేదని బొత్స శ్రీకాంత్ పార్టీ మారారు. ఇటీవల జిల్లా అధ్యక్షుడిగా మాధవరెడ్డి నియామకమవడంతో తిరిగి బీజేపీ చేరగా శ్రీకాంత్‌కు ఆయన పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

● సినీనటి గీతాభాస్కర్

ఘట్‌కేసర్, జనవరి 26: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సినీనటి గీతాభాస్కర్ అన్నారు. శుక్రవారం కొండాపూర్‌లోని విజ్ఞాన్ ప్రభోదనంద ప్రశాంతి నికేతన్, నాగారంలోని విజ్ఞాన్ గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలోనూ రాణించేందుకు కృషి చేయాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు చూస్తుంటే తమ షూటింగ్‌లు గుర్తుకు వస్తున్నాయని అన్నారు. అనేక విద్యాలయాల్లో కనీసం విద్యార్థులు ఆటస్థలం కనిపించడం లేదని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్‌లు శ్రీనివాసరావు, సరితారెడ్డి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న సినీనటి గీతాభాస్కర్

ఇసుక తరలింపునకు అనుమతులు ఇవ్వొద్దు

తాండూరు రూరల్, జనవరి 26 : మండల పరిధిలోని వీరశెట్టిపల్లిలోని గోనూరు కాగ్నా నది నుంచి ఇసుక తరలించేందుకు అనుమతులు ఇవ్వొద్దని సర్పంచ్ నాగప్ప, మాజీ సర్పంచ్ చీమల నర్సింహులు, రైతులు ఎం.నర్సింహులు, కట్టెల నర్సింహులు, శ్రీనివాస్ తదితరులు తహసీల్దార్ తారాసింగ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోనూరు కాగ్నా నదిలో నుంచి ఇసుక తరలించేందుకు అనుమతులు పొంది పరిమితికి మించి తరలిస్తున్నారని తహసీల్దార్‌కుచెప్పారు. వెంటనే అనుమతులు రద్దు చేసి ఇసుక తరలింపును అరికట్టాలని వారు కోరారు.

పోటీ పరీక్షల్లో గురుకుల విద్యార్థి ప్రతిభ

కొడంగల్‌రూరల్, జనవరి 26: తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల విద్యాసంస్థల ఆధ్వర్యంలో కొద్ది రోజుల క్రితం భద్రచలంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇగ్నేట్ ఫెస్ట్ పోటీ పరీక్షల్లో కొడంగల్ మండలంలోని పాత కొడంగల్ గిరిజన బాలుర పాఠశాల విద్యార్థి పి.హరిచందర్ ప్రతిభ కనబర్చాడు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురుకుల విద్యాలయ సంస్థల కార్యదర్శి డాక్టర్ నవీన్ నికోలస్, డి.శ్రీనివాస్‌రెడ్డి, డిప్యూటీ కార్యదర్శుల చేతుల మీదుగా నగదు రూ.5వేలు, ప్రశాంసపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బల్‌రాం, హరిచందర్‌ను సన్మానించి అభినందించారు.



హరిచందర్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న నవీన్ నికోలస్

స్వచ్ఛ భారత్‌లో పాల్గొన్న 'ఇండియన్ ఆఫ్‌రోడ్ క్లాన్'



కీసర, జనవరి 26: గణతంత్ర వేడుకల్లో భాగంగా నగరంలోని 'ఇండియన్ ఆఫ్‌రోడ్ క్లాన్' బైకింగ్ గ్రూపునకు చెందిన 30 మంది బైక్ రైడర్లు యూటీఎమ్ సభ్యులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కీసర ప్రాంతంలోని వ్యర్థపదార్థాలను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించారు. కార్యక్రమంలో పృథ్వీ, యోగేష్, తేజా, ప్రణీత్, కిషోర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

రంగారెడ్డి జిల్లా





ఉత్తమ ఉద్యోగులకు అవార్డులు అందజేత

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఉత్తమ ఉద్యోగులకు ప్రసంశాపత్రాలు అందజేశారు. వివిధ శాఖల్లో ఉత్తమంగా పనిచేసిన అధికారులను గుర్తించి వారికి అవార్డులను అందజేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కాంప్లెక్స్ ఆవరణంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ కె.శశాంక, వికారాబాద్ కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ నారాయణరెడ్డి, , మేడ్చల్ కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ గౌతమ్ నుంచి వీరు ప్రశంసాపత్రాలు అందుకున్నారు.



వికారాబాద్ జిల్లా



వికారాబాద్: అసిస్టెంట్ ట్రైయినీ కలెక్టర్ నారాయణ్ అమిత్‌కు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న కలెక్టర్ నారాయణరెడ్డి





మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా



చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి

ఆమనగల్లు/కందుకూరు, జనవరి 26: విద్యార్థులు ప్రాథమిక దశనుంచే చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. క్రీడలు శారీర ధారుఢ్యం, మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడుతాయన్నారు. ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు రోజుల పాటు నిర్వహించిన క్రీడల ముగింపు సమావేశం శుక్రవారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు చందులాల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి శ్రీనివాస్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నిట్ట నారాయణలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామానికి చెందిన శ్రీపాతి కొండల్ రెడ్డి, గోలి విజయరెడ్డి సహకారంతో సమకూర్చిన బహుమతులను వారు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా క్రికెట్ పోటీల్లో యువత రాణించాలని బేగరికంచ నాయకుడు డిల్లీ నవీన్ కోరారు. రెండు రోజుల పాటు గ్రామంలో నిర్వహించిన గ్రామస్థాయి క్రికెట్ పోటీలు శుక్రవారం ముగిశాయి. ఆయన మాట్లాడుతూ తమ గ్రామంలోని క్రీడాకారులకు మరింత ప్రోత్సాహకం అందించేందుకు ప్రతి సంవత్సరం గ్రామ స్థాయి పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించిన పోటీల్లో నాలుగు టీమ్‌లు పాల్గొన్నట్లు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.



కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న జీఎం డాక్టర్ అల్వాల్‌రెడ్డి

డాక్టర్ బీవీ రావు సేవలు అజరామరం

» వెంకటేశ్వర హేచరీస్ జీఎం డాక్టర్ అల్వాల్‌రెడ్డి

కొత్తూర్, జనవరి 26 : పౌల్ట్రీ పితామహుడు డాక్టర్ బీవీ రావు సేవలు అజరామరమని వెంకటేశ్వర్ హేచరీస్ జనరల్ మేనేజర్ డాక్టర్ అల్వాల్‌రెడ్డి అన్నారు. బీవీ రావు 28వ వర్ధంతిని పురస్కరించుకుని మున్సిపాలిటీలోని తిమ్మాపూర్ వద్ద గల వేంకటేశ్వర హేచరీస్ పరిశ్రమ ఆవరణలో శుక్రవారం ఆయన చిత్రపటాన్ని ఏర్పాటుచేసి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అల్వాల్‌రెడ్డి మాట్లాడుతూ బీవీ రావు పౌల్ట్రీ పరిశ్రమను స్థాపించి లక్షలాది కోళ్ల పెంపకందారుల కుటుంబాల్లో ఆనందం నిలిపిన మహోన్నతమైన వ్యక్తి అని కొనియాడారు. ఆయన ఆశయాలకు పునరంకితం అవుదామని అన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌లో పనిచేస్తున్న 5వేల మంది కార్మికులకు ఉచితంగా దుస్తులు పింపిణీ చేసి అన్నదానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ సంజయ్, రామారావు, నారాయణరెడ్డి, రవికుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలకు పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎంపీపీ

మాడ్గుల, జనవరి 26 : మండలంలోని అన్ని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీపీ గౌరవరం పద్మ అన్నారు. మండలంలోని అప్పారెడ్డిపల్లి గ్రామంలో ఎస్సీ వార్డులో అంతర్గత మురుగుకాల్వల నిర్మాణానికి మండల పరిషత్ నిధులు రూ.3లక్షల50వేలతో చేపట్టే పనులకు సర్పంచ్ పల్లేటి పద్మ యాదయ్యతో కలిసి ఎంపీపీ భూమిపూజ చేశారు. ఈ సందర్భగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామంలో మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండటంతో ఈగలు, దోమల ఉధృతి పెరిగి గ్రామస్తులు రోగాలబారిన పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ యాదయ్యగౌడ్, కార్యదర్శి తిరుపతయ్య, నాయకులు గౌరవరం వెంకటరెడ్డి, జంగయ్య, నామ్ రాంరెడ్డి, ఉడుతల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

శివాజీ యువజన సంఘం అధ్యక్షుడిగా యాదగిరి



నియామకపత్రాన్ని అందజేస్తున్న నరేందర్

కొందుర్గు, జనవరి 26: మండల కేంద్రంలోని శివాజీ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా మొద్దు యాదగిరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం మాజీ అధ్యక్షుడు నరేందర్ శుక్రవారం తెలిపారు. ఉపాధ్యక్షుడిగా ఎం.శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శులుగా పెద్దబాయి శేఖర్, మంగళి హరీష్, కార్యదర్శులుగా కె.శ్రీకాంత్, కె.రవికిశోర్, ఎం.వంశీ, జి.మల్లేష్, కె.ప్రశాంత్, కోశాధికారిగా జె.వినోద్‌లను ఎన్నుకున్నారు.

ప్రజాభీష్టానికనుగుణంగా పథకాలు రూపొందించాలి

తలకొండపల్లి, జనవరి 26 : ప్రజాభీష్టానికనుగుణంగా ప్రభుత్వాలు పథకాలు రూపొందించి అమలు చేయాలని వెల్జాల సర్పంచ్ సంగీత, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ లు కోరారు. ప్రజాపర్యవేక్షణతోనే పనులు నాణ్యతగా, వేగవంతంగా జరుగుతాయని ఆమె అన్నారు. తలకొండపల్లి మండలం వెల్జాల గ్రామంలో జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన మహిళా సమాఖ్య భవనం, ప్రభుత్వ పాఠశాలలో భోజన శాలను శుక్రవారం జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ముజుబుర్ రహెమాన్, మాజీ ఎంపీపీ సీఎల్ శ్రీనివాస్ యాదవ్ లతో కలిసి సంగీత ప్రారంభించారు. ఐదేళ్లలో వెల్జాల గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపరిచి ఆదర్శంగా నిలిపినట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసిందని తెలిపారు. అభివృద్ధిలో రాజకీయాలకు చోటు లేకుండా ప్రజలంతా పాలుపంచుకోవాలని సంగీత కోరారు. మాజీ ఎంపీటీసీ శ్రీనివాస మూర్తి, ఉపసర్పంచ్ అజీజ్, వార్డు సభ్యులు యాదయ్య, శ్రీను, పెంటయ్య, విజయ్, శ్రీరామ్, జంగయ్య, గిరి, బుచ్చయ్య, సీసీ లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.


చేవెళ్ల : క్యాంపు కార్యాలయంలో జెండావందనం చేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య


షాద్‌నగర్ : తొలితరం ఉద్యమకారుడు నాగిళ్ల గోపాల్‌గుప్తాను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


రంగారెడ్డి అర్బన్ : గాంధీభవన్‌లో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం వద్ద జెండాను ఎగరవేస్తున్న డీసీసీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు


ఇబ్రహీంపట్నం : మున్సిపల్ కార్యాలయంపై జాతీయ జెండాను ఎగరవేసిన కమిషనర్ రవీందర్‌సాగర్

వైభవంగా గణతంత్ర వేడుకలు

75వ గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాలపై త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ జెండావిష్కరణ అనంతరం వందనం సమర్పించారు. కొన్నిచోట్ల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. గణతంత్ర వేడుకల నేపథ్యంలో నిర్వహించిన ఆటల పోటీలకు సంబంధించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు రాజ్యాంగం గురించి వివరించారు. స్వాతంత్ర్య సమర యోధులను సన్మానించారు.


మాడ్గుల : జెండా వందనం చేస్తున్న ఎంపీపీ పద్మ, తదితరులు


ఆమనగల్లు : ప్రభాతభేరిలో స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణతో విద్యార్థుల ర్యాలీ


ఆంధ్రజ్యోతి, రంగారెడ్డి అర్బన్ : బీజేపీ జిల్లా కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు


నందిగామ : తహసీల్దార్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు


ఆదిభట్ల : పోలీస్‌స్టేషన్ ఆవరణలో వందనం సమర్పిస్తున్న సీఐ రఘువీర్‌రెడ్డి


శంషాబాద్ రూరల్ : ఎయిర్‌పోర్టులో జెండావిష్కరణ కార్యక్రమంలో సీఈవో ప్రదీప్ ఫణీకర్, తదితరులు


కందుకూరు : ఆర్డీవో కార్యాలయం వద్ద జెండాను ఎగురవేసి వందనం సమర్పిస్తున్న ఆర్డీవో సూరజ్‌కుమార్, డీఏవో ఆర్సీ జ్యోతి, తదితరులు


తలకొండపల్లి : వేడుకల్లో ఎంపీపీ నిర్మలశ్రీశైలంగౌడ్, జడ్పీటీసీ వెంకటేశ్


శంషాబాద్ : గణతంత్ర వేడుకలో కాంగ్రెస్ నాయకుడు అజారుద్దీన్


షాద్‌నగర్ రూరల్ : కమ్మదనం గురుకుల పాఠశాలలో విద్యార్థినుల ప్రదర్శన


మహేశ్వరం : తుక్కుగూడలోని తన నివాసంలో జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ హోంమంత్రి దేవేందర్‌గౌడ్


కడ్తాల్ మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండా ఎగరవేస్తున్న ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, పాల్గొన్న నాయకులు, తదితరులు


షాద్‌నగర్ : టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకలో ఫరూఖ్‌నగర్ మాజీ ఎంపీపీ వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు


కేశంపేట : బహుమతులందిస్తున్న ఎస్సై బీఎస్ఎస్ వరప్రసాద్


శంకర్‌పల్లి : శంకర్‌పల్లి మున్సిపాల్ కార్యాలయంలో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న మున్సిపాల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి తదితరులు


కొత్తూర్ : ఎంపీడీవో ఆఫీసు వద్ద వందనం చేస్తున్న ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి


చౌదరిగూడ : పోలీస్‌స్టేషన్ వద్ద గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న ఎస్ఐ సత్యం, ఎంపీపీ యాదమ్మ, తదితరులు


కొందుర్గు : తహసీల్దార్ కార్యాలయం వద్ద జెండావిష్కరణ కార్యక్రమంలో డీటీ కృష్ణయ్య, తదితరులు


మంచాల : ఆరుట్ల కాంగ్రెస్ కార్యాలయం వద్ద గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న నాయకుడు విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు


షాబాద్ : పోలీస్‌స్టేషన్‌లో జాతీయ జెండాకు వందనం చేస్తున్న సీఐ యాదయ్యగౌడ్, తదితరులు


శంషాబాద్ రూరల్ : తొండుపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ లావణ్యశ్రీనివాస్‌గౌడ్


ఆమనగల్లు : మండల పరిషత్ గణతంత్ర వేడుకల్లో ఎంపీపీ అనితవిజయ్, ఎంపీడీవో పారూఖ్‌హుస్సేన్


యాచారం : మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎగరవేస్తున్న ఎంపీడీవో విజయలక్ష్మి


మొయినాబాద్ : మండల పరిషత్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఎంపీపీ నక్షత్రం, తదితరులు


మొయినాబాద్ రూరల్ : బాకారం జాగీర్‌లో నిర్వహించిన వేడుకల్లో సర్పంచ్ రాఘవరెడ్డి

మంచి పనులతో ప్రజల్లో చిరస్థాయి గుర్తింపు


సర్పంచ్ జీఎల్ఎన్ రెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ, సభ్యులను సన్మానిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్

కడ్తాల్, జనవరి 26: నిరంతరం ప్రజల్లో ఉంటూ సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ మంచి పనులు చేసే ప్రజా ప్రతినిధులకు చిరస్థాయి గుర్తింపు లభిస్తుందని డీసీసీబీ డైరెక్టర్, ఆమనగల్లు పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేశ్ అన్నారు. పనితీరు, నడవడికను బట్టే ప్రజాప్రతినిధులకు భవిష్యత్తు ఉంటుందన్నారు. కడ్తాల పీఏసీఎస్ ఉపకేంద్రంలో శుక్రవారం గ్రామ పంచాయతీ పాలకవర్గం పదవీ కాలం ఈనెల 31తో ముగుస్తున్న నేపథ్యంలో పీఏసీఎస్ పాలకవర్గం ఆధ్వర్యంలో సన్మాన, అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహరెడ్డి, ఉప సర్పంచ్ రామకృష్ణ, వార్డుసభ్యులను పీఏసీఎస్ డైరెక్టర్లు, జడ్పీటీసీ దశరథ్ నాయక్, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్‌లతో కలిసి వెంకటేశ్ సత్కరించి అభినందించారు. ఐదేళ్ల పదవీకాలంలో చేపట్టిన అభివృద్ధ పనులను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ సత్యం, డైరెక్టర్లు వెంకటేశ్, జోగువీరయ్య, బెల్లి వెంకటేశ్, సేవ్యానాయక్, మండల కో-ఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, నాయకులు భాస్కర్‌రెడ్డి, లక్ష్మయ్య, యాదగిరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అయిళ్ల శంకరయ్యగౌడ్ వర్ధంతి.. పలువురి నివాళి


శంకరయ్యగౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి, పీసీసీ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్

కడ్తాల్, జనవరి 26: ప్రజా నాయకుడు, మైసిగండి గ్రామాభివృద్ధికి అవిరళ కృషి సలిపిన అయిళ్ల శంకరయ్య గౌడ్ 32వ వర్థంతిని శుక్రవారం మండలంలోని మైసిగండిలో ఘనంగా నిర్వహించారు. ఆయన కుమారుడు, పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో శంకరయ్య ఘాట్‌వద్ద నిర్వహించిన వేడుకల్లో నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపీపీలు కమ్లీమోత్యానాయక్, పద్మారెడ్డి, జడ్పీటీసీ దశరథ్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, మాజీ జడ్పీటీసీ శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, కొత్తూరు కౌన్సిలర్ కరుణశ్రీలు హాజరయ్యారు. సర్పంచ్ తులసీరామ్‌నాయక్, ప్రముఖ వ్యాపార వేత్త జయప్రకాశ్ జైన్, మాజీ ఎంపీపీ సీరోలిపంతూ, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, నాయకులు సుదర్శన్‌గౌడ్, అల్లాజీగౌడ్, పాలకుర్ల రాములు, పాండు నాయక్, హీరాసింగ్, జవహర్‌లాల్‌నాయక్, సక్రి, లక్ష్మయ్య, కృష్ణనాయక్, జగన్, నాజర్,హర్యనాయక్, తులసీరామ్, శంకరయ్య కుటుంబ సభ్యులు అయిళ్ల లక్ష్మమ్మ, పద్మశ్రీ, పలనీశ్, సుగంద్, కరుణశ్రీ, ఉమాదేవి, రేణుకదేవి, కల్పన దేవి, పుల్లయ్య, సురేశ్, యాదగిరి, రాజేశ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు


క్రీడాపోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఆదిభట్ల, జనవరి 26 : క్రీడలతో వ్యక్తుల మధ్య స్నేహ సంబంధాలు మెరుగుపడుతాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఆదిభట్ల మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు పల్లె రజినీకాంత్‌గౌడ్ తన తల్లి బాలమణి స్మారకార్థం ఆదిభట్ల మున్సిపల్ కేంద్రంలో నిర్వహిస్తున్న ఆదిభట్ల ప్రీమియర్ లీగ్-7క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, జడ్పీటీసీ మహిపాల్‌లతో కలిసి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఆరోగ్యస్థితి మెరుగు పడుతుందన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని, అప్పుడే జీవితంలో ఏదైనా సాధించవచ్చని మల్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదిభట్ల మున్సిపాలిటీ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, నాయకులు గురునాథ్‌రెడ్డి, పాండు రంగారెడ్డి, చేగూరి శ్రీనివాస్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్‌గా శ్రీరాములు


శ్రీరాములును అభినందిస్తున్న పీసీసీ నాయకులు

ఆమనగల్లు, జనవరి 26: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్‌గా మాడ్గుల మండలం ఆవురుపల్లికి చెందిన నాగిళ్ల శ్రీరాములు నియమితులయ్యారు. గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ రాష్ట్ర చైర్మన్ నగరి గారి ప్రీతమ్ జారీచేసిన నియామక పత్రాన్ని శుక్రవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బాల్‌రాజ్ చక్రధరి, కార్యదర్శి కోట్ల శ్రీనివాసులు అందజేశారు. జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్‌గా నియమితులైన శ్రీరాములు ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని శ్రీరాములు పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కేసు ఛేదించిన పోలీసు సిబ్బందికి అభినందన

కడ్తాల్, జనవరి 26: సాంకేతిక పరిజ్ఞానం, సీసీ కెమెరాల ఆధారంగా టిప్పర్ దొంగతనాన్ని ఛేదించిన పోలీసు సిబ్బందిని కడ్తాల సీఐ శివప్రసాద్ అభినందించారు. కడ్తాల మండల పరిధిలో గత డిసెంబర్‌లో టిప్పర్ చోరీకి గురైంది. దాంతో పోలీసు కానిస్టేబుల్స్ రామకోటి, శ్రీధర్, శేఖర్, మహేశ్‌లు బృందంగా ఏర్పడి బీదర్‌లో టిప్పర్‌ను గుర్తించి పోలీసుస్టేషన్‌కు తీసుకువచ్చారు. కేసును త్వరితగతిన ఛేదించిన నలుగురు సిబ్బందిని శుక్రవారం కడ్తాల పోలీసుస్టేషన్‌లో సీఐ శివప్రసాద్, ఎస్ఐ హరిశంకర్ గౌడ్ లు అభినందించారు. అనంతరం వారికి నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.

గుండెపోటుతో కార్మికుడు మృతి

కొత్తూర్, జనవరి 26: స్థానిక పారిశ్రామికవాడలోని ఇతాషా బ్యాటరీ పరిశ్రమలో పనిచేస్తున్న లోక్‌నాథ్‌పాండే(38) అనే కార్మికుడు గుండెపోటుతో మృతిచెందినట్లు ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు తెలిపారు. యూపీకి చెందిన లోక్‌నాథ్‌పాండే పదేళ్లక్రితం కొత్తూర్‌కు వలస వచ్చి బ్యాటరీ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. రోజూ మాదిరిగానే శుక్రవారం విధులకు వెళ్లిన పాండేకు గుండెపోటు రావడంతో తోటి కార్మికులు పరిశ్రమ సెక్యూరిటీ గదికి తీసుకెళ్లేలోపే మృతిచెందాడు. మృతదేహాన్ని షాద్‌నగర్ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.


కలెక్టరేట్‌లో శుక్రవారం జిల్లా వ్యవసాయశాఖ డైరీతో పాటు క్యాలెండర్‌ను కలెక్టర్ శశాంక చేతులమీదుగా ఆవిష్కరించారు. డీఏవో గీతారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. - రంగారెడ్డి అర్బన్

ఘనంగా వైస్ ఎంపీపీ ఆనంద్ జన్మదిన వేడుకలు

కడ్తాల్, జనవరి 26 : మండల పరిషత్ ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బావండ్లపల్లి ఆనంద్ జన్మదిన వేడుకలు శుక్రవారం మండల కేంద్రంలో ఆనంద్ మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీలు దశరథ్ నాయక్, ఉప్పల వెంకటేశ్, పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేశ్, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులతో కలిసి ఆనంద్ కేక్ కట్‌చేసి ప్రజలకు పంచిపెట్టారు. గ్రామంలో పలుచోట్ల మొక్కలు నాటారు. పారిశుధ్య కార్మికులకు బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. అనంతరం గణేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఆనంద్ ప్రారంభించారు. నాయకులు వెంకటయ్యగౌడ్, జోగు వీరయ్య, లాయక్‌అలీ, లక్‌పతినాయక్, హరిచంద్‌నాయక్, సేవ్యానాయక్, మంగళపల్లి నర్సింహ, అంజి, ఈర్షాద్, మహేశ్, శ్రీను, రాఘవేందర్, సైదప్ప, వరికుప్పల వెంకటేశ్, వినయ్, దేవేందర్, తదితరులున్నారు.

కార్మికులకు బియ్యం పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ ఆనంద్

